క్లుప్తంగా

నేడు గృహ సారథులకు శిక్షణ



గిరిజన ప్రాంతాల్లో ఆహ్వానాలు అందజేస్తున్న నాయకులు

మందస: మండలానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ కన్వీనర్లు, గృహసారథుల శిక్షణను పలాసలోని ప్రగతి భవనల్ సోమవారం నిర్వహించనున్నారు. శిక్షణకు హాజరు కావాలని కోరుతూ నాయకులు ఆదివారం గ్రామాల్లో పర్యటించి ఆహ్వానాలు అందజేశారు. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో శిక్షణ జరగనుంది. ప్రచారంలో జిల్లుండ, చీపి సర్పంచ్‌లు చింతాడ శ్రీకావ్య, లక్ష్మీప్రియ, పార్టీ నాయకులు సవర చిరంజీవి, డొక్కరి పాపారావు, తలగాన యర్రయ్య, కొంటేన ప్రసాద్, కృష్టారావు పాల్గొన్నారు.

ఆలయానికి రూ. 30 వేల వితరణ



విరాళాన్ని అందజేస్తున్న నారాయణరావు

మందస: మందస పట్టణానికి చెందిన రిటైర్ ప్రధానోపాధ్యాయుడు వాయలపల్లి నారాయణరావు, రమాదేవి దంపతులు దాతృత్వం చూపారు. వాసుదేవ ఆలయానికి రూ.30 వేలను విరాళంగా ప్రకటించారు. ఈ మొత్తాన్ని ప్రధాన అర్చకుడు గోపినంబాళ్ల దాసుకూర్మాచార్యులకు ఆదివారం అందజేసి ఆలయ అభివృద్ధికి ఖర్చు చేయాలని కోరారు.

రేపటి నుంచి ఆలయ ప్రతిష్ట మహోత్సవం

టెక్కలి: పెద్దరోకళ్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన రామలింగేశ్వర ఆలయ ప్రతిష్ట కార్యక్రమాలు ఈ నెల 21 నుంచి రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ రామపాత్రుని అనూషా మురళీరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. గ్రామస్తుల సహకారంతో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక పూజలతో పాటు అన్నసమారాధన ఉంటుందన్నారు.


గ్రంథాలయానికి కంప్యూటర్ అందజేత



కంప్యూటర్‌ను అందజేస్తున్న రామకృష్ణ

పలాస: నీలావతి గ్రామంలో ఉద్దానం ప్రాంత విద్యాభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో నిర్మితమైన ప్రజా గ్రంథాలయానికి ఎక్సైజ్ సీఐ దున్న రామకృష్ణ కంప్యూటర్‌ను వితరణగా అందజేశారు. గ్రంథాలయాన్ని ఆదివారం సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిజిటల్ గ్రంథాలయంగా మార్పు చేయాలని సూచించారు. కార్యక్రమంలో యు.వి.వి.అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇసాకోటి జోగారావు, బొడ్డు చిన్నారావు, గౌరవ అధ్యక్షుడు బి.ఓంకార్, పోతనపల్లి గీతమ్మ, నిర్మాణ కమిటీ కన్వీనరు కుత్తుం ప్రకాశరావు, వై.కామేశు, తెప్పల వాసుదేవరావు, జినగ సీతారాం, తంగుడు ఖగేష్, పాలిన క్రిష్టారావు, దున్న సోమేశ్వరరావు పాల్గొన్నారు.

అలరించిన నృత్య తరంగణి



శివతాండవం ప్రదర్శిస్తున్న కళాకారులు

ఇచ్ఛాపురం రూరల్: స్వేచ్ఛా నృత్య తరంగణి ఆధ్వర్యంలో బుడ్డేపుపేటలో ఆదివారం ప్రదర్శించిన కూచిపూడి, భరతనాట్యం, జానపద నృత్య ప్రదర్శనలు శ్రోతల్ని అలరించాయి. శివరాత్రి అనంతరం చంద్రశేఖర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సందర్భంగా వీటిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా నాట్య గురువు మంగి దివ్య, కె.కుమార్, కె.సూర్య, భవానీ, సంగీత, వర్షిత, బార్గవి తదితరులు ప్రదర్శించిన శివతాండవం, దశావతారం శ్రీమన్నారాయణ కల్యాణ ఘట్టాలు ప్రేక్షకుల మన్ననలు పొందాయి.

చినబాడాంలో దీపారాధన



దీపారాధన చేస్తున్న మహిళలు

పలాస: చినబాడాం గ్రామం హరిజన వీధిలో మహాశివరాత్రి సందర్భంగా మహిళలు దీపారాధన కార్యక్రమం చేపట్టారు. శనివారం అర్ధరాత్రి ఈ కార్యక్రమాన్ని చేపట్టి శివునికి పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

చిగురిస్తున్న ఆశలు

- పూత, పిందెదశలో జీడి తోటలు
- సస్యరక్షణ చర్యల్లో నిమగ్నమైన రైతులు



పూత దశలో ఉన్న జీడి తోట

పలాస: జీడి రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ప్రస్తుతం చెట్లన్నీ పూత, పిందెదశలో ఉండడమే దీనికి కారణం. పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని ఏడు మండలాల్లో తీరప్రాంతం పొడుగున జీడి పంట విస్తారంగా సాగవుతోంది. వజ్రపుకొత్తూరు, పలాస, మందస, సోంపేట, కంచిలి, కవిటి, ఇచ్ఛాపురం మండలాల్లో సుమారు 50 వేల ఎకరాల్లో జీడి పంటను సాగు చేస్తున్నారు. పూత, పిందెను కాపాడుకోవడానికి ముందు జాగ్రత్తగా సస్యరక్షణ చర్యలు చేపడుతున్నారు. పెరుగుతున్న ఎరువులు, పురుగు మందులు, దుక్కులు, కంచె కట్టడాలు తదితర వాటి కోసం పెట్టుబడులు కూడా బాగా పెరుగుతున్నాయి. పెట్టుబడులకు తగ్గట్టుగా జీడి పంట దిగుబడులపైన రైతులు ఎక్కువగా ఆశలు పెంచుకున్నారు. పంటను కంటికి రెప్పలా కాపాడు కోవడానికి అన్ని ప్రతయత్నాలు చేస్తున్నారు. ఎకరానికి కనీసం ఎనిమిది బస్తాల జీడి పిక్కలు దిగుబడి రావాలి. అయితే తిత్లీ తుఫాన్ తర్వాత పరిస్థితులు తారుమారయ్యాయి. మూడు, నాలుగేళ్లుగా తోటల్లో ఎక్కువ చెట్లు లేక పోవడంతో ఎకరాకి రెండు మూడు బస్తాలు మాత్రమే దిగుబడి వచ్చింది. ఈ ఏడాది మాత్రం తోటలు గతంలోవలే గుబురుగా ఉన్నాయి. దీనికి తోడు పూత కూడా బాగుండడంతో రైతులు ఎక్కువగా ఆశలు పెంచుకొని పంట కోసం ఎదురు చూస్తున్నారు. ఉద్యానవనశాఖ అధికారుల సలహాలు.. సూచనలు పాటిస్తూ పంటను కాపాడు కోవడానికి శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు.

మండలం	జీడి తోటల విస్తీర్ణం ఎకరాల్లో
పలాస	7,026
వజ్రపుకొత్తూరు	7,471
మందస	11,837
సోంపేట	6,196
కవిటి	6,716
కంచిలి	7,675
ఇచ్ఛాపురం	4,580

సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి



రైతులు సకాంలో సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు వస్తాయి. జీడి మామిడి తోటల్లో ఫిబ్రవరి నెల అత్యంత కీలకమైనది. చిగురు, పూత, పిందె దశల్లో పంట ఉంటుంది. గడిచిన కొన్నేళ్లుగా టీ దోమ ప్రభావంతో పంటకు ఎక్కువ నష్టం వాటిల్లుతోంది. దీని నివారణకు వేప నూనె 5 మిలీట్లర్లను ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. గుత్తులు గుత్తులుగా పిక్కలు ఎండిపోవడం జరిగితే ప్రొఫోనో పాస్ రెండు మిల్లీ లీటర్లకు ఒక లీటరు నీటిలో కలుపుకొని పిచికారీ చేయాలి. చివరి దశలో అధిక దిగుబడికి, నాణ్యతగల పంట కోసం 13.0.45 రకం ఎరువును ఒక లీటరుకు 5 గ్రాముల చొప్పున పిచికారీ చేయాలి.

శంకర్‌దాస్, ఉద్యానవన శాఖాదికారి, పలాస

జాగ్రత్తలు తీసుకుంటున్నాం



ప్రస్తుతం జీడితోటల్లో పెద్దగా తెగుళ్ల కనిపించడం లేదు. అయినా ముందు జాగ్రత్తగా సస్యరక్షణ చర్యలు చేపడుతున్నాం. ఎరువులు, పురుగు మందుల ధరలు బాగా పెరగడంతో పెట్టుబడులు అధికమవుతున్నాయి. ఏడాదికి ఒక్కసారి వచ్చే ఈ పంటే జీవనాధారం. పంట దిగుబడులు బాగా వచ్చి జీడి పిక్కల ధరలు కూడా బాగుంటే సంతోషం. ప్రస్తుతం ఆశాజనకంగా ఉంది.

వి.అప్పారావు, రైతు, బొడ్డపాడు కాలనీ, పలాస మండలం

శివారు ఆయకట్టుకు సాగునీరు

- రూ.8 కోట్లతో ప్రతిపాదనలు
- వంశధార ఈఈ శ్రీకాంత్

వజ్రపుకొత్తూరు: వంశధార శివారు ప్రాంతాలైన నందిగాం, వజ్రపుకొత్తూరు, పలాస మండలాలకు సాగు నీరు అందిచేందుకు రూ.8 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని బీఆర్‌ఆర్ వంశధార ప్రాజెక్టు టెక్కలి ఈఈ కొత్తకోట శ్రీకాంత్ చెప్పారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. ఏటా మదనగోపాల సాగరం నిండేందుకు సమయం పట్టడంతో నందిగాం, వజ్రపుకొత్తూరు, పలాస ప్రాంత రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీన్ని అధిగమించేందుకు టెక్కలి మదనగోపాల సాగరం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఎడమవైపుగా ఉన్న ముంపు ప్రాంతం నుంచి 1.6 కిలో మీటర్ల మేర కొత్తగా కాలువను తవ్వి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు నీరు పోకుండా కొత్తగా తవ్వే కాలువ ద్వారా నేరుగా శివారు ప్రాంతాలకు నీరందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రతిపాదనలు పరిశీలించిన చీఫ్ ఇంజినీర్ మరోసారి సర్వే చేపట్టి డీపీఆర్ ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. డీపీఆర్ త్వరలో ఇస్తామన్నారు. ఇదికాక రూ. 1.60 కోట్లుతో కేటగిరీ ఏ-పనులకు ప్రతిపాదనలు పంపించామన్నారు. మార్చిలో నిధులు మంజూరవుతాయని, ఏప్రిల్‌లో టెండర్లు పిలుస్తామని చెప్పారు. ఈ నిధులతో టెక్కలి, సంతబొమ్మాళి, నందిగాం వజ్రపుకొత్తూరు, పలాస మండలాల్లో ఉన్న ప్రధాన, పిల్ల కాలువల్లో పూడిక తీసి, గట్లు బలంగా ఉండేలా బాగు చేస్తామన్నారు.

కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయం



విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న దృశ్యం

సోంపేట: జింకిభద్ర గ్రామ రాజరాజేశ్వరిదేవి ఆలయ కమిటీ సభ్యులు కళాకారులను ప్రోత్సహించడంతో పాటు గ్రామాభివృద్ధికి సహకరించడం అభినందనీయమని వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు, పలాసపురం సర్పంచ్ తడక జోగారావు అన్నారు. రాజరాజేశ్వరిదేవి హోమశాల ప్రతిష్టా మహోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి పాటలు పోటీలు నిర్వహించి విజేతలకు ఆదివారం బహమతులు అందజేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన గ్రామాలకు రూ. 25 వేలు, రూ. 15 వేలు, రూ. పదివేలు అందజేశారు. ఈ సందర్భంగా జింకిభద్ర, పలాసపురం సర్పంచ్‌లు తామడ పద్మావతి, తడక జోగారావు మాట్లాడుతూ.. విజేతలకు బహుమతులు అందజేసి.. గ్రామాల అభివృద్ధికి ప్రోత్సహించడం అభినందించదగ్గ విషయమన్నారు. నిర్వాహకులు చెక్క గవరయ్య, ఆనంద్, కృష్టారావు పాల్గొన్నారు.

ప్రజాదరణతోనే జానపద కళలకు జీవం



కళాకారులను అభినందిస్తున్న సర్పంచ్, గ్రామ పెద్దలు

వజ్రపుకొత్తూరు రూరల్: మన సంస్కృతి, సంప్రదాయలను ప్రతిబింబించే జానపద కళలు ప్రజా అదరణతోనే జీవం పోసుకుంటాయని రుడబద్ర సర్పంచ్ గూడ గిరిజ అన్నారు. మహా శివరాత్రి మహోత్సవాలు సందర్భంగా గరుడబద్రలో షైనింగ్ స్టార్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం రాత్రి జానపద కళా ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంతరించిపోతున్న ప్రాచీన కళలను బతికించుకోవల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. మహిళలతో కలిసి కోలాట నృత్యాలు చేసి సందడి చేశారు. యువతులు చేసిన నృత్యాలు, సీనియర్ కళాకారులు ప్రదర్శించిన కళా రూపాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గ్రామ సంఘ అధ్యక్షుడు వై.ధర్మారావు, షైనింగ్ స్టార్ యువజన సంఘం సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు గూడ ఈశ్వరరావు, చిత్రాడ మహేష్, గూడ నరేష్, ఎస్.కోటేశ్వరరావు, వై.ఆనందరావు, అప్పలస్వామి, సోమేశ్వరరావు ఉన్నారు.

లాభాపేక్ష లేకుండా బాలికా విద్యకు ప్రోత్సాహం



మాట్లాడుతున్న వంశధార ఈఈ శ్రీకాంత్

వజ్రపుకొత్తూరు: లాభాపేక్ష లేకుండా ఉద్దానం ప్రాంతంలో బాలికా విద్యకు ప్రోత్సాహం ఇవ్వడం ఆనందదాయకమని టెక్కలి బీఆర్‌ఆర్ వంశధార ఈఈ కె.శ్రీకాంత్ అన్నారు. పూండి సాయి వినీత్ విద్యా సంస్థల్లో ఆదివారం నిర్వహించిన ఇంటర్మీడియెట్ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉద్దానం ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రులు దీన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత ఆశయంతో ముందుకుసాగాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు జానపద, సినీ గీతాలకు నృత్యాలు చేసి అలరించారు. కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ కె.లీల, డైరెక్టర్ సీహెచ్ కోదండరావు, ప్రిన్సిపాల్ అన్నెపు కైలాసరావు, బి.శ్రీనివాసరావు, కరస్పాండెంట్ కె.లక్ష్మీనారాయణ, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు వయోపరిమితి పెంచాలని విజ్ఞప్తి

ఇచ్ఛాపురం: గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ప్రభుత్వం వయోపరిమితి పెంచాలని సోషల్ డెవలప్‌మెంట్ స్పెషలిస్టు, హౌసింగ్ అధికారి సీహెచ్ మల్లేశ్వరరావు ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామసచివాలయాలు ఏర్పాటు చేసిన ఉద్యోగ నియామకాలతో ఎంతో మంది నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు.

స్పీడ్ బ్రేకర్లు వేయండి



స్పీడ్ బ్రేకర్లు వేయాల్సిన పాత జాతీయ రహదారి

టెక్కలి: పాత జాతీయ రహదారిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఎదురుగా స్పీడ్ బ్రేకర్లు వేయాలని విద్యార్థులతో పాటు స్థానికులు కోరుతున్నారు. ఒక వైపు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మరో వైపు ఏపీ ఎంజేపీ పాఠశాల ఉండడంతో ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా స్పీడ్ బ్రేకర్లు వేయాలని కోరుతున్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా స్పీడ్ బ్రేకర్లు వేసే విధంగా అధికారులు తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

వెండి ఆభరణాల బహుకరణ



వెండి వస్తువుల్ని స్వామివారికి అమర్చుతున్న అర్చకులు

ఇచ్ఛాపురం రూరల్: తులసిగాం గ్రామంలో కొలువైన తులసేశ్వర స్వామికి అదే గ్రామానికి చెందిన పండూరు చిరంజీవి, యమున దంపతులతో పాటు పండూరు నీలావతిలు రూ.60 వేల విలువైన వెండి నామాలు, కళ్లు, ముక్కు, మీసాలు వంటి వంటి ఆభరణాలను ఆదివారం బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆభరణాలను అర్చకులు శివలింగానికి ధరింపజేశారు.

కలశ ప్రతిష్టకు రాజగోపురం సిద్ధం



కొత్తగా నిర్మించిన కొత్తమ్మతల్లి రాజగోపురం

కోటబొమ్మాళి: స్థానిక కొత్తమ్మతల్లి ఆలయం ముఖద్వారం వద్ద దేవదాయశాఖ నిధులు రూ. 50 లక్షలతో నిర్మిస్తున్న గాలిగోపురం పనులు పూర్తయ్యాయి. దీంతో త్వరలో గోపురంపై కలశ ప్రతిష్ట కోసం కుంభాభిషేకం ఏర్పాటు చేయనున్నట్టు ఆలయ ఈవో వి.వి.సూర్యనారాయణ విలేకరులకు ఆదివారం తెలిపారు. ఈ మేరకు సంబంధిత కాంట్రాక్టర్ కలశం ఏర్పాటు చేస్తుండగా.. కుంభాభిషేకం నిర్వహణ కోసం నిధులు మంజూరు చేయాలని దేవాదాయశాఖకు సమాచారమిచ్చినట్లు ఈవో పేర్కొన్నారు. కార్యక్రమం నిర్వహణకు ఆసక్తి ఉన్నవారు తమ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

పంచయాతన ఆలయంలో పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

కోటబొమ్మాళి: స్థానిక కొత్తపేట శివకేశవ పంచాయతన ఆలయంలో పూజారి గౌరీ శంకర శర్మ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పూజలు జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు పూజల్లో పాల్గొన్నారు.

తారకరత్నకు నివాళులు

టెక్కలి: సినీ నటుడు నందమూరి తారకరత్న మృతి పట్ల టెక్కలి సుదర్శన్ థియేటర్ సిబ్బంది ఆదివారం సంతాపం తెలియజేశారు. థియేటర్ యజమాని సత్తారు వెంకటరమణ ఆధ్వర్యంలో తారకరత్న చిత్రపటానికి నివాళులర్పించారు.

అభివృద్ధి పనులే గెలిపిస్తాయి

- మున్సిపాలిటీ గృహసారథుల శిక్షణలో మంత్రి డాక్టర్ అప్పలరాజు



హాజరైన మున్సిపల్ గృహసారథులు



మాట్లాడుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు

కాశీబుగ్గ: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పలాస నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులే రానున్న ఎన్నికల్లో తమ విజయానికి దోహదపడతాయని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియోజకవర్గంపై ప్రత్యేకమైన ప్రేమాభిమానంతో అధిక నిధులు విడుదల చేశారన్నారు. స్థానిక మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద ఆదివారం పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని గృహ సారథుల శిక్షణ శిబిరం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్, 200 పడకల ఆస్పత్రి, రూ.700 కోట్లతో వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టు, డిగ్రీ కళాశాల ఏర్పాటు, ఐదు వేలమందికి గృహ సౌకర్యం, 2500 మందికి స్థలాలతో పాటు ఇళ్లు, అన్ని ప్రాంతాలకు ముఖ్య రోడ్లు, సచివాలయాలు, ఆర్‌బీకేలు, నాడు-నేడుతో పాఠశాలలు, ఆస్పత్రులు, ఫ్లైఓవర్ పనులు పునః ప్రారంభం ఇలా అన్ని విధాలుగా నియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు. ప్రతిపక్షాలు కలిసి వారానికి ఒక తప్పుడు బులిటిన్‌ను విడుదల చేస్తున్నాయని వాటిని నమ్మవద్దన్నారు. నాయకులు, కార్యకర్తలు ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీయడానికి ప్రతిపక్షలు కుట్ర చేస్తున్నాయన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శాశ్వత ముఖ్యమంత్రిగా ఉంటారన్నారు. ప్రభుత్వ పథకాలు అందుకున్న కుటుంబాలు ఆశీర్వదించి ఓటు వేస్తే అత్యధిక మెజారిటీతో గెలుపొందుతామన్నారు. అవినీతి లేని పాలన అందిస్తున్న తీరు ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఎవ్వరికి ఏ సమస్య వచ్చినా ఉన్నామని సాయం అందించడంతో ముందుంటామన్నారు. గృహ సారథులు ఇంటింటికీ వెళ్లి వారికి అందుతున్న పథకాలు, ప్రభుత్వ తీరుపై వారి అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు, వైస్ చైర్మన్లు మీసాల సురేష్‌బాబు, బోర కృష్ణారావు, ఏఎంసీ చైర్మన్ పి.వి.సతీష్‌కుమార్, సీహెచ్‌సీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, విప్ శంకర్‌పండా, మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, సచివాలయ కనీనర్ బడగల బళ్లయ్యనాయుడు, మహిళా విభాగం అధ్యక్షురాలు బోర చంద్రకళారెడ్డి, వాణిజ్య విభాగ అధ్యక్షులు బెల్లాల శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్‌చార్జి సింహాచలం, కోఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్, రోణంకి శ్రీనివాస్, త్యాడి పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీకి ఘన నివాళి



కంచిలి:శివాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సుమన్ తదితరులు



ఇచ్ఛాపురం రూరల్: నివాళులర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయుడు

కంచిలి: పెద్దశ్రీరాంపురం గ్రామంలో ఛత్రపతి శివాజీ జయంతిని ఆదివారం నిర్వహించారు. స్థానిక పాఠశాల ఆవరణలోని ఆయన విగ్రహానికి స్థానిక సర్పంచ్ బల్లెడ సుమన్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ.. హిందుత్వం కోసం తన ప్రాణాలను సైతం బలిచేయడానికి సిద్ధపడిన మహనీయుడు శివాజీ అని గుర్తు చేశారు. స్థానిక యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముచ్చింద్ర పాఠశాలలో..

ఇచ్ఛాపురం రూరల్: శివాజీ మహరాజ్ ప్రజల శ్రేయస్సు కోసం పరితపించిన వ్యక్తి అని ప్రధానోపాధ్యాయుడు కొత్తపల్లి సుహాశ్‌చంద్ అన్నారు. ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ముచ్చింద్ర పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. శివాజీ వంటి పరాక్రమవంతుడు, ఒక మహానుభావుడు మన దేశంలో జన్మించినందుకు ప్రతి ఒక్కరం గర్వపడాలన్నారు.

మంత్రి అప్పలరాజుకి కృతజ్ఞతలు



మంత్రి అప్పలరాజుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్న నాయకులు

కాశీబుగ్గ: కాశీబుగ్గ ఎల్‌సీ గేటు వద్ద రైల్వేఫ్లెటైవర్ వంతెన పనులు వేగవంతం చేయడంపై 11వ వార్డు నాయకులు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు. జంట పట్టణాల్లో ఉన్నటువంటి ప్రజలు పడుతున్న ఇబ్బందులకు మంత్రి అప్పలరాజు గుర్తించి 13 ఏళ్లుగా నిలిచిపోయిన పనులు పునఃప్రారంభించినందుకు స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల సమయానికి వంతెనపై నడిచి ప్రచారానికి వెళ్తామని ఇచ్చిన హామీ ప్రకారం పనులు జరుగుతుండటంపై జంట పట్టణాల నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద పలాస-కాశీబుగ్గ మున్సిపల్ విప్, 11వ వార్డు కౌన్సిలర్ శంకర్ పండా, యువ నాయకుడు సంతోష్ కుమార్ పండాలు మంత్రికి పుష్ప గుచ్ఛం అందించి శాలువను కప్పారు.

ఆలయాల్లో అన్నసంతర్పణ



కంచిలి: పుడాభద్రలో అన్నదానాన్ని పర్యవేక్షిస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి



కోటబొమ్మాళి: అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు

కంచిలి: మహాశివరాత్రి తర్వాత రోజైన ఆదివారం శివాలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. పుడాభద్ర శివాలయం, బూరగాంలోని బుడాలింగేశ్వర ఆలయం వద్ద అన్నదానం చేశారు. పుడాభద్ర ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి క్రిష్ణారావు, లద్దుకేశవపాత్రో పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: స్థానిక రెడ్డిక వీధి మల్లేశ్వరస్వామి ఆలయం వద్ద ఐదు వేల మందికి అన్నదానం చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు కల్లి విశ్వనాధరెడ్డి, కొత్తమ్మతల్లి ఆలయ కమిటీ చైర్మన్ బోయిన కృష్ణారావు నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కాల్ల సంజీవరావు, వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



సోంపేట: శివలింగం వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తజనం

సోంపేట: బారువ కోటిలింగేశ్వర స్వామి దేవాలయంలో మహేంద్ర గిరులు దర్శించుకుని.. కోటిలింగేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన భక్తుల కోసం ఆలయ కమిటీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు. అధికమంది భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, సర్పంచ్ యర్ర రజనీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి సాయం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి 20వ వార్డు లేబరుకాలనీలో జీడి కార్మికులు నిర్మిస్తున్న అభయాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి దాతలు ఆర్థికసాయం అందిస్తున్నారు. ఆలయ నిర్మాణ ప్రాంతాన్ని ఆదివారం సందర్శించిన కూర్మాపు వైకుంఠరావు అనే దాత 20 వేల రూపాయల ఆర్థిక సాయం ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు, కాలనీ పెద్ద అంబటి ఆనందరావు అందజేశారు.

నృత్య పోటీల విజేతలకు ప్రోత్సాహం



బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

వజ్రపుకొత్తూరు రూరల్: మహా శివరాత్రి మహోత్సవం సందర్భంగా గుళ్లలపాడులో శనివారం రాత్రి నిర్వహించిన జిల్లాస్థాయి నృత్య పోటీల్లో గెలిపొందిన విజేతలకు నిర్వాహకులు నగదు ప్రోత్సాహం అందజేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయతో పాటు మరో రెండు స్థానాల్లో డాన్స్ బృందాలను ఎంపిక చేశారు. కళాకారులు జానపద, సినిమా పాటలకు నృత్యాలు చేస్తూ అలరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు, గ్రామ పెద్దలు, తదితరులు ఉన్నారు.